RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 01 సంచిక - 339 పేజీలు - 04 వెల - 05/- గురువారం 22 ఆగష్టు 2024

# అచ్యుతాపురం ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు




**విశాఖ ఆంధ్ర ప్రగతి ఆగస్టు 21:**
అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం అచ్యుతాపురంఫార్మా సెజ్లో బుధవారం మధ్యాహ్నం ఘోర ప్రమాదం జరిగింది. రియాక్టర్ పేలిన ఘటనలో ఇప్పటి వరకు16 మృతి చెందారు.మరో 50మందికి పైగాగాయపడ్డారు. ప్రమాద తీవ్రతను బట్టి మృతుల సంఖ్యపెరిగే అవకాశముందని భావిస్తున్నారు.అచ్యుతాపురంఫార్మా సెజ్లోని ఎసెన్షియా అడ్వాన్సుడ్ సైన్స్ ప్రైవేట్లిమిటెడ్లో వందల సంఖ్యలో కార్మికులు, సిబ్బంది పనిచేస్తున్నారు.భోజన విరామ సమయం మధ్యాహ్నం 1:30ప్రాంతంలో ఈ భారీ పేలుడు సంభవించి మంటలు చెలరేగాయి. దట్టంగా పొగ అలుముకొని ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది.కార్మికులు ప్రాణ భయంతో బయటకు పరుగులు తీశారు.భారీ శబ్దంతో సమీప గ్రామాల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఫార్మా సెజ్ లోని అగ్నిమాపక యంత్రం సహా చుట్టుపక్కల నుంచి మరో 11 యంత్రాలు వచ్చి మంటలను అదుపు చేశాయి.క్షతగాత్రులను చికిత్స కోసం అనకాపల్లిలోని వేర్వేరు ఆసుపత్రులకు తరలించారు. గాయపడ్డ వారిలో ఐదుగురు 60 శాతానికి పైగా కాలిన గాయాలతో ఉన్నట్టు తెలుస్తోంది. వీరిలో మరికొందరు పరిస్థితి విషమంగా ఉంది.
ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో దాదాపు 300 మంది కార్మికులు ఉన్నట్టు సమాచారం. రియాక్టర్ పేలుడు ధాటికి పరిశ్రమలోని మొదటి అంతస్తు శ్లాబు కూలిపోయిందని, శిథిలాల కింద పలువురు చిక్కుకున్నట్టు కార్మికులు చెబుతున్నారు. మూడో అంతస్తులో చిక్కుకున్న కార్మికులను క్రేన్ సాయంతో బయటకు తీసుకొచ్చారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, అగ్నిమాపక సిబ్బందితో ఘటనా స్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

## ఘటనపై సీఎం దిగ్భ్రాంతి.!

అనకాపల్లి జిల్లాలోని అచ్యుతాపురం సెజ్ లోని ఎసెన్షియా ఫార్మా కంపెనీలో రియాక్టర్ పేలుడు ఘటనలో 7 గురు ప్రాణాలు కోల్పోవడం పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది అనే సమాచారం పై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాద ఘటన, బాధితులకు అందుతున్న సాయంపై ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ ఘటనలో 7 గురు చనిపోగా... 30 మందికిపైగా తీవ్రంగా గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. చికిత్స పొందుతున్న వారి ప్రాణాలు కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఉన్నతాధికారులను, పరిశ్రమల శాఖ అధికారులను అక్కడే ఉండి పూర్తి స్థాయి సహాయక చర్యలు చేపట్టాలని సీఎం అదేశించారు.

# ఓటుకు నోటు కేసులో బాబుకు ఊరట

## ఆళ్ల పిటిషన్ కొట్టివేసిన సుప్రీమ్ .!

ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ ఆగస్టు 21:
ఓటుకు నోటు కేసులో ఆళ్ల రామకృష్ణారెడ్డి వేసిన పిటిషన్ ను సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టివేసింది. చంద్రబాబు పాత్ర పై సీబీఐతో దర్యాప్తుచేయాలని సుప్రీంకోర్టులో మాజీ ఎమ్మెల్యే ఆళ్ల పిటిషన్ వేశారు. దీనిపై విచారించిన ధర్మాసనం ఆళ్ల వేసిన 2 పిటిషన్లను డిస్మిస్ చేసింది. ధర్మాసనం రాజకీయ కక్ష సాధింపులకు కోర్టును వేదిక చేయొద్దని ఆళ్ల రామకృష్ణా రెడ్డిని మందలించింది. జస్టిస్ సుందరేష్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు ధర్మాసనం సమర్థించింది.




# శాంతి భద్రతల విషయంలో రాజీలేదు

- ఏపీ పోలీస్ శాఖ ప్రతిష్ట నిలబెడదాం..
- ప్రజల భద్రతకు భరోసానిద్దాం..!
- పోలీసు సిబ్బందిలో అలసత్వాన్ని సహించేది లేదు
- ఆడబిడ్డలపై అఘాయిత్యాలకు పాల్పడితే అదే చివరి రోజు కావాలి
- విచారణలో పోలీసులు ఆలస్యం చేస్తే నేనే ఘటనా స్థలానికి వెళతా!
- డ్రంక్ అండ్ డ్రైవ్ పై కఠినంగా వ్యవహరించండి
- గంజాయి, డ్రగ్స్ తరిమేయండి
- ఏపి పోలీసు శాఖ ప్రతిష్ట మళ్లీ నిలబెడదాం

హోం శాఖలో రివ్యూలో నారా చంద్రబాబు నాయుడు

2లో





2లో

## బొత్సకు చెలగాటం.. అప్పిరెడ్డికి ప్రాణ సంకటం.!

# జగన్ విదేశీయానానికి సిబిఐ నో

## హైకోర్టులో విచారణ 27కి వాయిదా

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21:
విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ అక్రమాస్తుల కేసులో %ూ1, ూ%2లుగా ఉన్న మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి వేర్వేరుగా సీబీఐ కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. వచ్చే నెలలో 20 రోజుల పాటు యూకే వెళ్లేందుకు అనుమతివ్వాలని కోర్టును జగన్ కోరారు. జగన్ అభ్యర్థనపై కౌంటరు దాఖలు చేసేందుకు సీబీఐ సమయం కోరింది. ఈ క్రమంలో న్యాయస్థానం విచారణను బుధవారానికి వాయిదా వేసింది. తిరిగి బుధవారం కోర్టు విచారణ చేపట్టగా జగన్ విదేశీ పర్యటనకు అనుమతి ఇవ్వొద్దని సీబీఐ కోరింది. జగన్ పిటిషన్‌పై వాదనలు ముగియగా ఈనెల 27కు నిర్ణయం వాయిదా పడింది.సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో యూకే, స్వీడన్, యూఎస్ వెళ్లేందుకు అనుమతివ్వాలని విజయసాయిరెడ్డి కోరారు. విజయ సాయిరెడ్డికి అనుమతి ఇవ్వొద్దని సీబీఐ కౌంటరు దాఖలు చేయగా, ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును ఈ నెల 30కి వాయిదా వేసింది.ఎన్నికల్లో ఓటమి తర్వాత జగన్ పర్యటనలు చేయడం అలవాటుగా మార్చుకున్నారు. మొన్నటి వరకు వరుసగా బెంగుళూరు ప్యాలెస్?కు వెళ్లి వచ్చారు. తాజాగా అక్రమాస్తుల కేసులో %ూ1, ూ%2లుగా ఉన్న జగన్, విజయ్ సాయి రెడ్డి ఒకే సారి విదేశాలకు వెళ్లేందుకు పిటిషన్లు దాఖలు చేయడంపై వైఎస్సార్సీపీ శ్రేణుల్లో, రాజకీయ విశ్లేషకుల్లో అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి.జగన్ అక్రమాస్తుల కేసులను వేగంగా విచారణ జరపాలంటూ మాజీ ఎంపీ హరిరామ జోగయ్య వేసిన పిల్?పై విచారణను తెలంగాణ హైకోర్టు మూడు




వారాలకు వాయిదా వేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రతినిధులపై క్రిమినల్ కేసులపై చేపట్టిన సుమోటో పిటిషన్?పై విచారణ కూడా అదే రోజుకు వాయిదా వేసింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తామే సుమోటోగా విచారణ జరుపుతున్నందున, హరిరామ జోగయ్య పిల్?ను మూసివేస్తామని ధర్మాసనం పేర్కొంది.
అవసరమైతే సుమోటో పిటిషన్ విచారణలో సహకరించవచ్చునని సూచించింది. జగన్ అక్రమాస్తుల కేసుకు సంబంధించి ఇటీవల సుప్రీంకోర్టు తాజాగా కొన్ని ఆదేశాలు ఇచ్చినట్టు పత్రికల్లో చూశానని, వాటిని తదుపరి విచారణలో సమర్పించాక నిర్ణయం తీసుకోవాలని హరిరామ జోగయ్య తరపున న్యాయవాది పొలిశెట్టి రాధాకృష్ణ కోరారు. స్పందించిన హైకోర్టు పిటిషన్లపై విచారణను సెప్టెంబరు 17కి వాయిదా వేసింది.

## జగన్మోహన్ రెడ్డికి సుప్రీం చెంపదెబ్బ కొట్టింది.!

-నేరస్తులు నేరాలు గురించి మాట్లాడడం హాస్యాస్పదం.
-జగన్ కోర్టు మెట్లు ఎక్కి కోర్టు పవిత్రతను పోగొడుతున్నాడు.
-కరకట్ట కమల్‌హాసన్, జగన్ చంద్రబాబుకు అడ్డుపడాలని చూస్తున్నారు.
- అభివృద్ధిని అడ్డుకోవడమే జగన్ నైజం
- మాజీ మంత్రి కె.ఎస్.జవహర్



2లో

## మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలి.!

-నారా చంద్రబాబు నాయుడు.



2లో

## ఎసెన్షియా సంస్థలో ఘోర ప్రమాదంపై డిప్యూటీ సీఎం దిగ్భ్రాంతి వ్యక్తం.!



-అధికారులతో చర్చించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.
-సంబంధిత శాఖలు సమన్వయంతో సేఫ్టీ ఆడిట్ చేపట్టాలి.

4లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# శాంతి భద్రతల విషయంలో రాజీలేదు

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21: రాష్ట్రంలో పోలీసింగ్ లో స్పష్టమైన మార్పు కనిపించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నేరం చేస్తే శిక్ష తప్పుదు అనే భయం కనిపించేలా పోలీసు శాఖ పనిచేయాలని సీఎం అన్నారు. నేరం జరిగిన తరువాత నేరస్తులను పట్టుకోవడం, శిక్షించడం ఒక ఎత్తు అయితే...అసలు నేరం చేయాలంటేనే భయపడే పరిస్థితి కల్పించాలని సిఎం అన్నారు. ప్రజల భద్రతకు ఒక భరోసా ఇచ్చేలా పోలీసు శాఖ పనిచేయాలని.... పూర్తి స్థాయి శాంతి భద్రతలతో మళ్లీ ప్రశాంతమైన రాష్ట్రంగా ఏపీ కనిపించాలని సీఎం అన్నారు. రాజకీయ ముసుగులో ఎవరైనా అరాచకాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరించాలని సీఎం అన్నారు. శాంతి భద్రతలు కాపాడే విషయంలో, నేరాల విచారణ, నేరస్తులకు శిక్షల విషయంలో అధికారులు ఫలితాలు కనిపించేలా పనిచేయాలని సూచించారు. హోం శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత, డీజీపీ ద్వారాకా తిరుమల రావుతో పాటు పోలీసు శాఖలోని ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో గత పదేళ్లలో పోలీసు శాఖలో నెలకొన్న పరిస్థితులపై అధికారులు వివరించారు. 2014-19 పోల్చితే 2019-24లో క్రైం రేట్ 46 శాతం పెరిగిందని అధికారులు వివరించారు. 2014-19 తో పోల్చుకుంటే 2019-23 మధ్యకాలంలో మహిళలపై నేరాలు 35.91 శాతం, మహిళల అదృశ్యం కేసులు 84.83 శాతం, సైబర్ నేరాలు 134.43 శాతం పెరిగాయని తెలిపారు. అలాగే గంజాయి, డ్రగ్స్ కేసులు 107.89 శాతం, చిన్న పిల్లలపై నేరాలు 151.88 శాతం పెరిగాయని వెల్లడించారు. గత ప్రభుత్వ తీరుతో పోలీసు శాఖ ఎలా నిర్వీర్యమైందో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పోలీసు శాఖలో ఆయా విభాగాలకు ఇవ్వాల్సిన చిన్న చిన్న ఆర్థిక మొత్తాలను కూడా చెల్లించకపోవడం వల్ల పోలీసులు, పోలీసు శాఖ ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు. పోలీసు శాఖ వద్ద 143 డ్రోన్లు ఉంటే అందులో 88 పనిచేస్తున్నాయని తెలిపారు. బాడీ వోర్న్ కెమేరాలు 1250 ఉంటే 444 మాత్రమే పనిచేస్తున్నాయని వివరించారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టంలో 1180 కెమేరాలకు గాను కేవలం 317 మాత్రమే పనిచేస్తున్నాయని, రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న 14,712 సీసీ కెమేరాల్లో 2371 కెమేరాలు పనిచేయడం లేదని వివరించారు. ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటిఫికేషన్ సిస్టం కూడా పనిచేయడం లేదని తెలిపారు. వీటన్నింటినీ తిరిగి వాడుకలోకి తెచ్చేందుకు అవసరమైన రూ. 30 కోట్లు నిధులు కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. యాన్యువల్ మెయింటనెన్స్ ఛార్జీలు చెల్లించకపోవడం వల్ల చాలా సేవలు అందుబాటులో లేకాండా పోయాయని....వీటి వల్ల నేర విచారణలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. పోలీసు విభాగంలో 2014-19 మధ్య 5215 వాహనాల కొనుగోలుకు రూ.221.8 కోట్లు ఖర్చు చేస్తే వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.67.3 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. కాలం చెల్లిన వాహనాలతో పోలీసు శాఖ ఇబ్బంది పడుతోందని...ప్రస్తుతం 2812 వాహనాల కోసం రూ.281 కోట్లు బడ్జెట్ అవసరమని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలీసు శాఖను మళ్లీ గాడిలో పెట్టేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయా వ్యవస్థల్లో పరికరాల నిర్వహణ ఖర్చులకు ఎప్పటి నుంచో పెండింగులో ఉన్న రూ.10 కోట్లు వెంటనే విడుదల చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సీసీ కెమేరాల ఏర్పాటులో పెండింగులో ఉన్న రూ.11 కోట్ల బిల్లులు కూడా మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. పోలీస్ శాఖను ఆధునికీకరించే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వాటాగా రూ.61 కోట్లు విడుదల చేయడానికి కూడా సీఎం ఆమోదం తెలిపారు. గత ప్రభుత్వం పోలీసులను కక్ష సాధింపులకు, ప్రజల, రాజకీయ పార్టీల అణిచివేతకు ఉపయోగించుకుంది కానీ.....పోలీసు శాఖ సామర్థ్యం మాత్రం పెంచేలేదని అన్నారు. నేర పరిశోధనలో కీలకమైన ఫింగర్ ప్రింట్ వంటి విభాగాలకు, పరికరాలకు కనీసం రూ.10 కోట్లు యాన్యువల్ మెయింటనెన్స్ చార్జెస్ చెల్లించకపోవడంపై ముఖ్యమంత్రి విస్మయం వ్యక్తం చేశారు. పోలీసు శాఖను మళ్లీ గాడిన పెడతామని.....రాష్ట్ర స్థాయి అధికారుల నుంచి కింద పనిచేసే ఎస్ఐ వరకు మార్పు కనిపించాలని సీఎం స్పష్టం చేశారు. మహిళలపై హింస విషయంలో చాలా కఠినంగా ఉండాలి. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరి రోజు అనేది నేరస్తులకు అర్థం కావాలి అని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. గత ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో గంజాయి సాగు, సరఫరా, వాడకం విపరీతంగా పెరిగిందని.. డ్రోన్స్ ను వినియోగించి గంజాయి పంట ఎక్కడ ఉందో గుర్తించి నాశనం చేయాలని అన్నారు. రాష్ట్రంలో, గంజాయి డ్రగ్స్ అనే మాట వినిపించకూడదని అన్నారు. గంజాయి లేని రాష్ట్రం కోసం ఉత్పత్తి, సరఫరా, వాడకం మధ్య ఉన్న చైన్ తెంచడం ద్వారా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే నెలలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో గంజాయి, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు చేద్దామని...ఈ కార్యక్రమంలో తాను కూడా పాల్గొంటానని సీఎం అన్నారు. గంజాయి విషయంలో ప్రజలను చైతన్యపరచాల్సిన అవసరముందని సీఎం అన్నారు. నేరాల విచారణ విషయంలో అసలత్వాన్ని, ఆలస్యాన్ని సహించేది లేదని......నేరం జరిగిన వెంటనే క్లూస్ టీం, ఫోరెన్సిక్ బృందాలు ఎందుకు వెళ్లడం లేదని సీఎం ప్రశ్నించారు. ఇకపై ఈ పరిస్థితి మారాలన్నారు. నేరం జరిగిన చోట వేగంగా పోలీసులు స్పందిచకపోతే...తానే స్వయంగా కొన్ని ఘటనలకు వెళ్లి విచారణను పర్యవేక్షిస్తానని సీఎం స్పష్టం చేశారు. సైబర్ క్రైం ను ఎదుర్కోవడానికి నిపుణులతో చర్చించాలని...అవసరమైతే కొత్త చట్టాలు కూడా తీసుకొద్దామని చెప్పారు. ప్రతి జిల్లాలో ఒక సైబర్ పోలీస్ స్టేషన్ పెట్టాలని సిఎం అన్నారు. ఇన్వెస్టిగేషన్ చార్జెస్ కింద కొంత మెత్తం విచారణ అధకారులకు ఇచ్చే విధానాన్ని ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ప్రారభించారని.... ఇప్పుడు దాన్ని మళ్లీ పునరుద్దరించాలని అధికారులు కోరగా దానికి సీఎం అంగీకరించారు. వీటితో పాటు గ్రేహౌండ్స్ సెంటర్, ఏపి పోలీసు అకాడమీ, ఏపి స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ పోర్స్ సెంటర్, ఏపి ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు స్థితిగతులను అధికారులు వివరించారు. కేంద్ర నుంచి వీటికి రావాల్సిన నిధులు తెచ్చుకుని వెంటనే పనులు మొదలు పెట్టాలని సీఎం అదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణలో విషయంలో ఏం చర్యలు తీసుకుంటున్నారు అనే ప్రణాళికతో రావాలని సీఎం ఆదేశించారు. వాహనాల ఫిట్ నెస్ విషయంలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ విషయంలో వాహనదారులను వేధించినట్లు కాకుండా....ప్రజల రక్షణ కు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం అన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం అయ్యేవారిని వదిలిపెట్టవద్దని చెప్పారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో కఠినంగా ఉండాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. విపత్తు నిర్వహణ సంస్థ కు తన వాటాగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన 25 శాతం నిధులు ఇవ్వక పోగా....కేంద్ర నుంచి వచ్చిన నిధులనూ డైవర్ట్ చేశారని అధికారులు వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇది ఒక రకంగా నేరం అని ఆయన వ్యాఖ్యానించారు. భారీ వర్షాల సమయంలో పిడుగులు పడే సందర్భాల్లో ప్రజలను అప్రమత్తం చేసే వ్యవస్థ పనితీరును అధికారులు సీఎంకు వివరించారు. నాటి తెలుగు దేశం హయాంలో ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. దీన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో విపత్తులు వచ్చిన సమయంలో వెంటనే సంబంధిత శాఖలు సమన్వయంతో కేంద్రానికి నివేదికలు ఇవ్వాలని...తద్వారా కేంద్రం నుంచి నిధులు తెచ్చుకుని ప్రజలకు సాయం చెయ్యవచ్చని సీఎం అన్నారు.

## బొత్సకు చెలగాటం.. అప్పిరెడ్డికి ప్రాణ సంకటం.!



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21: ఏపీ రాజకీయాల్లో బొత్స సత్యనారాయణ సీనియర్ రాజకీయ నాయకుడు. ఉత్తరాంధ్రలో పేరున్న నేత. 1999లో బొబ్బిలి ఎంపీగా, 2004, 2009లలో వైఎస్, రోశయ్య, నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా, 2019 నుండి 2024 వరకు జగన్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేశాడు.ఇటీవల ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఓటమి చవిచూసినా తాజాగా జరిగిన శాసనమండలి ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు.

ఉత్తరాంధ్ర రాజకీయాల్లో చక్రం తిప్పి టీడీపీని నిలువరించి 2019 ఎన్నికలలో వైసీపీ భారీ విజయాలు సాధించేలా బొత్స పనిచేశాడు. అయితే ఎన్నికల తర్వాత బొత్స మంత్రిగా ఉన్నా ఉత్తరాంధ్ర రాజకీయాలో వైసీపీ పెత్తనం విజయసాయిరెడ్డి, వైవీ సుబ్బారెడ్డిలకు అప్పజెప్పడంతో స్థానికేతరుల జోక్యంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత చెలరేగి ఇటీవల అక్కడ వైసీపీ ఘోరపరాజయం దక్కింది.కూటమి ఘనవిజయం తర్వాత విశాఖ స్థానిక సంస్థల శాసనమండలి స్థానానికి ఉప ఎన్నిక వచ్చింది. అక్కడ వైసీపీ ప్రజాప్రతినిధుల ప్రాతినిధ్యం ఎక్కువగా ఉండడంతో వైసీపీ సీనియర్ నేత అయిన బొత్సకు అవకాశం ఇచ్చింది. అక్కడ టీడీపీ నుండి పోటీగా అభ్యర్థిని నిలబెడతారని అనుకున్నా ప్రస్తుత పరిస్థితులలో ఒక శాసనమండలి స్థానం కోసం అభ్యర్థిని పెట్టి విజయం కోసం ఆరాటపడాల్సిన అవసరం లేదని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హుందాగా ఎన్నికల్లో పోటీ చేయబోమని ప్రకటించాడు.అయితే ఇటీవల ఎన్నికల్లో 151 శాసనసభ స్థానాలు ఉన్న వైసీపీ 11 స్థానాలకు పరిమితం అయింది. అయితే ఆ పార్టీకి శాసనమండలిలో 40 మంది సభ్యుల బలం ఉంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి కొద్దిరోజుల క్రితం శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా జగన్ నియమించారు. తాజాగా సీనియర్ నేత అయిన బొత్స ఎమ్మెల్సీగా ఎన్నిక కావడంతో అప్పిరెడ్డికి చిక్కులు వచ్చి పడ్డాయి.శాసనమండలిలో ప్రతిపక్ష నేతకు క్యాబినెట్ హోదా ఉంటుంది. ప్రస్తుతం కేవలం 11 స్థానాలకే పరిమితం కావడంతో మాజీ ముఖ్యమంత్రి అయిన జగన్ కు కూడా క్యాబినెట్ హోదా లేకుండా పోయింది. అయితే క్యాబినెట్ హోదా ఉన్న నేపథ్యంలో శాసనమండలిలో పగ్గాలు తనకు అప్పగించాలని బొత్స ఆశిస్తున్నట్లు తెలుస్తుంది. మరి ఈ పరిస్థితులలో జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడు ? అప్పిరెడ్డి క్యాబినెట్ హోదా మూణ్ణాళ్ల ముచ్చటేనా ? అన్న చర్చ వైసీపీలో మొదలయింది.

## జగన్మోహన్ రెడ్డికి సుప్రీం చెంపదెబ్బ కొట్టింది.!

**- మాజీ మంత్రి కె.ఎస్.జవహర్**

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21 : జగన్మోహన్ రెడ్డికి సుప్రీం కోర్టు కొట్టిన చెంప దెబ్బలతో ఇప్పటికైనా కళ్లు తెరవాలని డిమాండ్ చేస్తున్నానని మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ అన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మీ అవసరాల కోసం మమ్మల్ని వాడుకోవద్దు అని సుప్రీం కోర్టు జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డి నేర చరిత్ర బయటపడింది. జగన్మోహన్ రెడ్డికి హైకోర్టు మొట్టికాయలు వేస్తే అవి చాలవన్నట్లు చెంపదెబ్బలు కావాలని సుప్రీం కోర్టుకు వెళ్లాడు. ఓటుకు నోటు కేసు విషయంలో సుప్రీం కోర్టుకు వెళ్లి చంద్రబాబుపై జగన్ బురద జల్లాలని ప్రయత్నం చేసి బొక్కబోర్లా పడ్డాడు. 2019-24 మధ్య చంద్రబాబుపై 12కేసులు పెట్టి వేధించారు. 15సభాసంఘాలు, 2మంత్రివర్గ సంఘాలు, 4న్యాయ విచారణ సంఘాలు, సీబీసీఐడీ వంటి ఉన్నతాధికారులతో విచారణ చేయించి కొండను తవ్వి ఎలుకను పట్టాలని జగన్ ప్రయత్నాలు చేశాడు. చివరకు కొండ లేదు, ఎలుకా లేని పరిస్థితి ఉంది. జగన్మోహన్ రెడ్డి అనుంగ శిష్యుడు ఆళ్ల రామకృష్ణారెడ్డి ఓ కరకట్ట కమల్ హాసన్. జగన్, కరకట్ట కమల్ హాసన్ ఇద్దరూ కలిసి చంద్రబాబుపై బురదజల్లడానికి పూనుకున్నారు. జగన్ ఆలోచనలను కరకట్ట కమల్ హాసన్ ప్రజల్లోకి తీసుకెళ్లే పనిలో ఉన్నాడు. ఈ కరకట్ట కమల్ హాసన్ 2024 ఎన్నికల్లో నారా లోకేష్ పై గెలవలేక వైసీపీ నుండి పారిపోయి షర్మిల కాళ్లమీద పడ్డాడు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి వద్దకు వచ్చి దొంగలు దొంగలు కలిసి గూడు పుఠాణి చేయడం మొదలు పెట్టారు. మనిషికొక మాట, పశువుకొక దెబ్బ అనే నానుడికి భిన్నంగా జగన్మోహన్ రెడ్డి మనిషి, పశువు కాకుండా మరేదో వింత జీవిలా ప్రవర్తిస్తున్నాడు. ప్రజా ప్రభుత్వాన్ని చంద్రబాబు ముందుకు నడపడాన్ని జీర్ణించుకోలేక అడుగడుగునా అడ్డుపడాలని జగన్ చూస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి కి జైల్, 34కేసులు ఓ బ్రాండ్. చంద్రబాబు అంటే అభివృద్ధి, హైటెక్ సిటీ, సాగునీటి ప్రాజెక్టులు, నదుల అనుసంధానం ఓ బ్రాండ్. జగన్ తనకున్న క్రైం బ్రాండ్ ను చంద్రబాబుకు కూడా అంటించాలని ప్రయత్నాలు చేస్తున్నాడు. కానీ ప్రతి ప్రయత్నంలోనూ విఫలం అవుతున్నాడు. గతేడాది చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో సరైన పద్ధతిని జగన్ అనుసరించలేదు. ఆళ్ల రామకృష్ణారెడ్డి, జగన్మోహన్ రెడ్డి అనే వ్యక్తులకు కోర్టు మెట్లు ఎక్కే అర్హత ఉందా? నేరాలు చేసేవాళ్లు నేరాలు గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రంలో అభివృద్ధిని ఏ విధంగా చేయాలని చంద్రబాబు ఆలోచిస్తుంటే..వాటిని చెడగొట్టాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నాడు. జగన్మోహన్ రెడ్డి మద్య నిషేధం అని చెప్పి, చివరకు మద్యంపైనే అప్పులు తెచ్చిన పరిస్థితి తెచ్చాడు. జగన్మోహన్ రెడ్డి అత్యధి రేట్లకు మద్యాన్ని అమ్ముకున్నాడు. ఆ డబ్బు అంతా తాడేపల్లి ప్యాలెస్ కు వెళ్లిందా? జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా చౌకబారు రాజకీయాలు మానేయాలని కోరుతున్నాను. జగన్మోహన్ రెడ్డి తన కూతురుని చూసుకోవడానికి విదేశాలకు వెళ్లాలన్నా కోర్టు అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి. ఇలాంటి వ్యక్తి చంద్రబాబులాంటి వ్యక్తిపై ఆరోపణలు చేయడం దుర్మార్గం. చంద్రబాబుపై జగన్మోహన్ రెడ్డి పెట్టిన ఏ కేసూ నిలబడిన దాఖలాలు లేవు. ఇలాంటి చంద్రబాబుపై మచ్చ వేయాలని కోర్టు మెట్లు ఎక్కితే ఆ కోర్టు మెట్లు కూడా పవిత్రతను కోల్పోతాయి. ఇప్పటికైనా జగన్ తన తీరు మార్చుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.

## ఇసుక అక్రమ తవ్వకాలు.. రవాణాను కట్టడి చేసే బాధ్యత కలెక్టర్ దే.!


**-ఉచిత ఇసుక విధానం అమలుపై సీఎం చంద్రబాబు సమీక్ష.**

**-ఉచిత ఇసుక విధానంపై సమీక్షలో పలు కీలక నిర్ణయాలు.**

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21 :
ఇకపై ప్రతి రోజూ ఇసుక సరఫరా జరుగుతున్న తీరును పర్యవేక్షిస్తానని స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు.ఇసుక బుకింగ్ కోసం ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటుకు సీఎం ఆదేశం.ఇసుక సరఫరాలో ఫిర్యాదుల స్వీకరణకు టోల్ ఫ్రీ, ఈ మెయిల్ ఏర్పాటు చేసిన ప్రభుత్వం.టోల్ ఫ్రీ నెంబర్ : 1800-599-4599, ఈ మెయిల్-ఐడి: dmgapsandcomplaints@yahoo.com ఐవీఆర్ఎస్ విధానం ద్వారా ఉచిత ఇసుక విధానంపై ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని నిర్ణయం.ఇసుక రవాణ ఛార్జీలను నోటిఫై చేయాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం.ఉచిత ఇసుక సరఫరాపై ప్రతి రోజూ జిల్లా కలెక్టర్లు నివేదికలు ఇవ్వాలని ఆదేశం. ఇసుక అక్రమ తవ్వకాలు..రవాణను కట్టడి చేసే బాధ్యత కలెక్టర్లదేనని తేల్చి చెప్పిన సీఎం.ఇసుక వినియోగదారుల బుకింగ్, రవాణా వ్యవస్థలను మరింత సులభతరం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశాలు. స్టాక్ పాయింట్ల వద్ద రద్దీని నివారించాలన్న సీఎం.
బుకింగ్ ఇన్వాయిస్ లేకుండా లారీలు స్టాక్ పాయింట్ల వద్దకు వెళ్లకుండా కట్టడి చేయాలని ఆదేశాలు.
బుకింగ్ ఇన్వాయిసుల తనిఖీ కోసం స్టాక్ పాయింట్ల వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలి.ఇ స ు క రవాణ ఛార్జీలు వినియోగదారునికి భారం కాకుండా చూడాలి. నోటిఫై చేసిన ఇసుకను రవాణా ధరల కంటే..ఎక్కువ వసూలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.ఇసుక సరఫరాలో ఎదురవుతున్న సమస్యలపై ప్రతి రోజూ ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని నిర్ణయం.

## మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలి.!

**-నారా చంద్రబాబు నాయుడు.**




ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21 : రానున్న రోజుల్లో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. డీజిల్ బస్సులు, ఎలక్ట్రికల్ బస్సుల కొనుగోలుతో పాటు నిర్వహణ, మైలేజ్ లో ఉన్న వ్యత్యాసాన్ని లెక్కించాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఆర్టీసీలో కూడా ఎలక్ట్రిక్ బస్సుల వినియోగాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలులో కేంద్రం ఇస్తున్న సబ్సిడీలను వినియోగించుకుని 1253 ఎలక్ట్రిక్ బస్సులు సమకూర్చుకోవాలని సీఎం సూచించారు. దూర ప్రాంతాలకు ఎలక్ట్రిక్ బస్సులు నడిపితే ఛార్జింగ్ విషయంలో తలెత్తే సమస్యలకు పరిష్కారాలు ఆలోచించాలని అధికారులకు సూచించారు. బస్సులు అద్దెకు తీసుకునే విధానం వల్ల లాభనష్టాలు, సొంతంగా బస్సులు కొనుగోలు చేయడం వల్ల కలిగే ఉపయోగాలపై పూర్తిస్థాయి నివేదికతో రావాలని సీఎం సూచించారు. గత ప్రభుత్వం కొత్తగా బస్సుల కొనుగోలు చేయలేదని, 15 లక్షల కి.మీ కంటే ఎక్కువ తిరిగిన బస్సులు కూడా ప్రస్తుతం సర్వీసులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఈ కారణంగానే బస్సులకు బ్రేక్ డౌన్ సమస్యలు తలెత్తి, ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు వివరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ....గత ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు బస్సు సర్వీసులు తగ్గించిందని, తిరిగి సర్వీసుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. క్రమంగా డీజిల్ బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సుల వైపు ఆర్టీసీ వెళ్లాలని సూచించారు. ఆర్టీసీ కార్గో ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని సూచించారు. ఆన్ లైన్ విధానాలను సమర్థవంతంగా నిర్వహించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు ఇవ్వాలన్నారు. ఇప్పటికే ప్రతిపాదించిన 1489 డీజిల్ బస్సులను కూడా సమకూర్చుకోవాలని సీఎం అన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసింది తప్ప, ఏ ఒక్క సమస్యనూ పరిష్కరించలేదని, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదని అన్నారు. ప్రమాదాల నివారణకు ఎస్పీ, కలెక్టర్, రోడ్ సేఫ్టీ అధికారులు సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్స్ గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. 15 ఏళ్లు దాటిన వాహనాలను తొలగించాలని ఆదేశించారు. ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ ను ప్రతి జిల్లాల్లో ఏర్పాటు చేయాలన్నారు. వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్సు, ఆర్సీ కార్డు అందించాలన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు పథకంపై అధికారులతో సీఎం చర్చించారు. ఉచిత బస్సు ప్రయాణానికి సంబంధించి ఢిల్లీ, కర్నాటక, పంజాబ్, తమిళనాడుతో పాటు ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలపై అధికారులు పూర్తి స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక రూపొందించాలన్నారు. ఈ మేరకు అధికారుల బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి నివేదిక సిద్ధం చేయాలన్నారు. రెండు రోజులు ఆలస్యమైనా లోపాలకు తావు లేకుండా, మహిళలు ఎటువంటి ఇబ్బంది పడకుండా ఉండేలా విధానాలు రూపొందించాలన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 22 ఆగష్టు 2024

# అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం...

## ముంపు ప్రాంతాలలో రైతు భరోసా కేంద్రం, మల్టీపర్పస్ గోదాము..!

**-వాగు ఉందని తెలిసినా స్థల సేకరణ ఎలా చేశారు.**

**-కోట్లాది రూపాయలు బూడిదలో పోసిన పన్నీరు.**







ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు ఆగస్టు 21:
ప్రజా ప్రయోజనాల కోసం గత ప్రభుత్వం రైతు భరోసా కేంద్రం, సొసైటీ ల కింద మల్టీ పర్పస్ గోదాములు నిర్మాణాలు చేపట్టింది. అందుకోసం రెవెన్యూ అధికారులు స్థల సేకరణ చేసి జిల్లా సొసైటీ అధికారులకు అప్పగించేలా ఆదేశాలు జారీ చేసింది. అయితే రెవెన్యూ అధికారులు స్థల సేకరణ విషయంలో దృష్టి సారించకుండా గ్రామానికి దూరంగా వాగులు వంకలకు దగ్గరగా స్మశానాల ప్రక్కన స్థలాలు చూపించడం జరిగింది. అప్పట్లో ఈ స్థలాల సేకరణ పూర్తయిన తర్వాత జిల్లా సొసైటీ అధికారులు, రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయి లోపరిశీలించారు. అప్పుడు ఆ అధికారులకు రెవెన్యూ అధికారులు చూపించిన స్థలాలు ప్రజా ప్రయోజనాలకు పనికి వస్తాయా లేదన్న విషయాలు గ్రహించి ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వాలి. కానీ అధికారులు నిర్లక్ష్యంతో రెవెన్యూ అధికారులు చూపించిన ప్రజా ప్రయోజనాల కోసం పనికిరాని ప్రదేశాలను ఎంపిక చేసి నిర్మాణాలు చేపట్టారు. ఈ మేరకు బండి ఆత్మకూరు మండల పరిధిలోని జి లింగాపురం గ్రామంలో నిత్యం ప్రవహించే గుంపెన వాగు ప్రక్కన, రహదారి లేని ప్రదేశంలో మల్టీపర్పస్ గోదాము 75 లక్షల రూపాయలు, రైతు భరోసా కేంద్రం దాదాపు 15 నుండి 20 లక్షల రూపాయలతో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టారు. అయితే అవి నేడుప్రజా ప్రయోజనాలు పక్కనపెడితే ఎందుకు పనికి రాకుండా జలదిగ్బంధంలో ఉండిపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యంగా దర్శనమిస్తున్నాయి. అధికారులు చేసిన నిర్లక్ష్యానికి కోట్లాది రూపాయల ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరులా అయిపోయింది. ఇలా పనికిరాని ప్రదేశాలలో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు చేపట్టడం, అవి పనికి రాకుండా పోవడం వంటి వాటికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకుంటే గాని ఇలాంటివి పునరావృతం కాకుండా ఉంటాయని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో వ్యవసాయ గోదాములు, ప్రజలకు అందుబాటులో లేకుండా నిర్మాణాలు చేపట్టిన భవనాలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా నంద్యాల జిల్లా కలెక్టర్ ప్రజాధనాన్ని దుర్వినియోగం కు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అస్తవ్యస్తంగా ఉన్న నూతన రోడ్ల నిర్మాణాన్ని సరిచేయండి.

**-గిరిజన కాలనీలో మౌలిక వసతులు కల్పించండి-సిపిఐ**



ఆంధ్ర ప్రగతి మహానంది ఆగస్టు 21: మహానంది మండలం అబ్బీపురం గ్రామం గిరిజన కాలనీలలో అస్తవ్యస్తంగా ఉన్న నూతన రోడ్ల నిర్మాణాన్ని సరి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు,సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు బుధవారం పేర్కొన్నారు. అనంతరం గిరిజన కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అధికారులు తూతూ మంత్రంలా మట్టి రోడ్డు వేయడం జరిగిందని,వర్షాకాలంలో రోడ్డుమీద నడిచే గిరిజన ప్రజలు, చిన్న పిల్లలు కిందపడి దెబ్బలు తగిలే ప్రమాదం ఉందన్నారు. వెంటనే అధికారులు వాటిని సరిచేసి, బుల్డోజర్తో రోడ్డును సాఫీగా చేయించాలని పేర్కొన్నారు. 42 కుటుంబాల గిరిజన ప్రజలతో గిరిజన కాలనీ ఏర్పడి, 15 సంవత్సరాలు కావస్తున్న, ఇండ్ల నిర్మాణం గానీ, రోడ్డు నిర్మాణం, వీధిలైట్లు, వీధి కాలువలు, మరుగుదొడ్లు లాంటి మౌలిక వసతులు కల్పించడంలో మండల అధికారుల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా, గత నెలలో సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించడం జరిగిందన్నారు. అబ్బీపురం గ్రామ గిరిజనులను ఐటీడిఏ లో చేర్పించి, వారి ద్వారా ఆ గ్రామంలో అభివృద్ధి చేసేందుకు అధికారులు ఎందుకు వైఫల్యం చెందుతున్నాతో, అర్థం కావడం లేదని,ఈ విషయంపై జిల్లా కలెక్టర్, గిరిజన కాలనీ సందర్శించి వారు పడుతున్న ఇబ్బందులను గుర్తించి, వారికి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు, 26వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళనలు నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ మండల కార్యదర్శి ఆర్ సామేలు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు, గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 21:
నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ కార్మికుల కు మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఈరోజు అనగా బుధవారం ఉదయం హాస్పిటల్ ముందు దాదాపు గంట సేపు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ నాయకులు ప్రసాద్ అధ్యక్షత వహించగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ.నాగరాజు సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ, బాల వెంకట్ మాట్లాడుతూ శానిటేషన్ కార్మికుల పెండింగ్ లో ఉన్నా మూడు నెలల వేతనాలు వెంటనే ఇవ్వాలని పిఎఫ్ స్లిప్పులు ఏ నెల కు అ నెల ఇవ్వాలని, శానిటేషన్ కార్మికులకు జీవో ప్రకారం 16 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని, శానిటేషన్ వర్కర్స్ ను ఆప్కాస్ లో కలిపి కాంట్రాక్టు కార్మికులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే ఇవ్వాలని లేకపోతే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉదృతం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో గురుస్వామి చెన్నయ్య ఫాతిమా మహేష్ చెన్నమ్మ సుగుణ సుబ్బమ్మ రాణి నాగేంద్రమ్మ మహాలక్ష్మి లక్ష్మీదేవి డి లక్ష్మీదేవి శ్రీనివాసులు తో పాటు 50 మంది కార్మికులు పాల్గొన్నారు.

# గురు రాజా లో ఘనంగా మాతృభూమికి కళార్చన విజేతలకు అభినందన సత్కారం





ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు21:
78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఏపీ బయోడైవర్సిటీ బోర్డు వారు మరియు మాతృభూమికి కళార్చన పోటీలు నందు బహుమతులు సాధించిన విద్యార్థులకు గురురాజా ఓపెన్ ఆడిటోరియం నందు అట్టహాసంగా అభినందన సత్కారం నిర్వహించారు.ఈ బహుమతి ప్రధానోత్సవమునకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు ఎన్ఎండి ఫారుక్, గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డా. పి దస్తగిరి రెడ్డి, జి రామకృష్ణారెడ్డి , డాక్టర్ రవి కృష్ణ , అతిథులుగా విచ్చేసి విజేతలకు జ్ఞాపికలు అందజేసి వారి విజయాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏపీ బయోడైవర్సిటీ వారి నిర్వహించిన వక్తృత్వం, క్విజ్, షార్ట్ ఫిలిం కాంపిటేషన్ నందు ప్రధమ బహుమతి సాధించిన విద్యార్థులకు జ్ఞాపిక తో పాటు ప్రశంసా పత్రాలు అందించారు. మాతృభూమికి కళార్చన కాంపిటీషన్ నందు రైమ్స్, హ్యాండ్ రైటింగ్, వ్యాసరచన, వక్తృత్వం ,క్విజ్, డ్రాయింగ్ ,స్టోరీ టెల్లింగ్ ,స్పాట్ డ్రాయింగ్, క్లాసికల్ ఫోక్ డాన్స్ ఇలా ప్రతి విభాగంలో ఏకంగా 103 బహుమతులను సాధించిన చిన్నారులకు జ్ఞాపికలు అందజేశారు. నంద్యాల పట్టణంలో అత్యధిక బహుమతి సాధించిన ఏకైక పాఠశాల అని విద్యార్థుల విజయాలను అతిథులు కొనియాడారు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో పరేడ్ నందు 350 మంది విద్యార్థులతో ప్రదర్శించిన సైరా నరసింహారెడ్డి బృంద నృత్య కళారూప ప్రదర్శనను అతిథులు డిజిటల్ వాల్ నందు తిలకించి విద్యార్థుల నటన ప్రదర్శనను అభినందించారు. రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ ఎన్ ఎం డి ఫారూక్ గారు మాట్లాడుతూ గురురాజా విజయాలను చూస్తుంటే వారు ప్రతి రంగంలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారు అనుటకు ఈ విజయాలే తార్కాణం. ముఖ్యంగా మాతృభూమికి కళార్చన పోటీ నందు బహుమతులన్నీ వీరే సాధించారు అనడానికి చిన్నారుల ప్రతిభ పాటవాలు అమోఘం. ముఖ్యంగా సైరా నరసింహారెడ్డి బృందనృత్య రూపకం ఆనాటి స్వాతంత్రోద్యమ చారిత్రక ఘట్టాలను ఆ ఉద్యమాలను కనులకు కట్టినట్లుగా అద్భుతమైనటువంటి నటన ప్రదర్శనతో జాతీయత దేశభక్తి భావాలను కనువిందు చేశారు. నేటి తరం పిల్లలకు ఇలా ప్రతి కాంపిటీషన్ నందు పంపించడం వలన వారిలో ప్రతిభా శక్తిని, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలను ఎంతో అవసరం. వీటిని ప్రోత్సహిస్తున్నటువంటి స్కూల్ యాజమాన్యానికి విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.ఈ కార్యక్రమంలో గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్లు పి మౌలాలి రెడ్డి, షేక్షావల్ రెడ్డి గారు పాల్గొని అతిథులకు జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు.

# ఘనీకృత వీర్యకేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 21:పశుజాతి అంతరించిపోతున్న ఈ రోజుల్లో నాణ్యమైన ఘనీకృత వీర్యాన్ని తయారుచేసి పశువులను ఉత్పత్తి చేయడంలో నంద్యాల ఘనీకృత వీర్యకేంద్రం కీలకం పాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ జి. రాజుకుమారి వెల్లడించారు. బుధవారం నంద్యాల పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ఘనీకృత పశువీర కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజుకుమారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా ఈ సంస్థలో 10 జాతుల పశువులను వీర్యాన్ని సేకరించి భద్రపరిచి అవసరమైన జిల్లాలతో పాటు ఇతర రాష్ట్రాలో కూడా ఈ కేంద్రం నుండి వీర్యాన్ని సరఫరా చేస్తున్నారన్నారు. సెమన్ బ్యాంకు, బుక్ మేనేజ్మెంట్, లేబోరేటరీ, డిస్ట్రిబ్యూషన్ సెక్షన్లను సందర్శించి చక్కగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ ప్రశంసించారు. ఇక్కడి ఆబోతులను బయో సెక్యూర్ జోన్ లో ఉంచి వ్యాధులు సోకకుండా క్రమం తప్పకుండా టీకాలు వేయడం జరుగుతుందని పశుసంవర్ధక అధికారి గోవింద నాయక్ కలెక్టర్ కు నివేదించారు. 16.94 ఎకరాల విస్తీర్ణంలో ఆంధ్రప్రదేశ్ పశుగణనాభివృద్ధి సంస్థ, ఘనీకృత వీర్యకేంద్రం ఉందన్నారు. ఈ ఘనీకృత వీర్య కేంద్రంలో డిప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్తో పాటు ముగ్గురు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు, సిబ్బంది పని చేస్తున్నామన్నారు. 16.94 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఘనీకృత వీర్య కేంద్రం 5 ఎకరాలలో భవనాలు ఉండగా 11.94 ఎకరాలలో ఆబోతులకు కావాల్సిన సూపర్ నేపియర్, కాకిజొన్న, గనిగడ్డి లాంటి నాణ్యమైన పశుగ్రాసాన్ని పండిస్తున్నామన్నారు. రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద జరుగుతున్న పనుల గురించి తెలుసుకుంటూ సివిల్ వర్క్స్ కు చెందిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# నంద్యాల సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ.

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**



ఆంధ్రప్రదేశ్ నంద్యాల ఆగస్టు 21:
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా నంద్యాల సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయాన్ని నేడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆఫీస్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా ఎస్పీ ఏస్సీ ఎస్టి కేసులకు సంబంధించిన రికార్డులు, (చిన్న పిల్లలపై లైంగిక వేధింపులకు సంబంధించిన) కేసుల రికార్డులు, (తీవ్రమైన నేరాలకు సంబంధించిన రికార్డులను, జనరల్ డైరీ, సబ్ డివిజన్ కు సంబంధించిన క్రైమ రిజిస్టర్స్ లను, స్టేట్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ,నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టం మొదలు రికార్డులు పరిశీలించారు.మట్కా, గ్యాంబ్లింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నిఘా ఉంచాలని,అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించి ప్రజలు పోలీస్ శాఖకు సమాచారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.
బహిరంగ మద్యపానం జరగకుండా మున్సిపాలిటీ, పంచాయతీ అధికారులతో సమన్వయం చేసుకుని ఆయా ప్రాంతాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతనంగా అమలులోకి వచ్చిన భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్షా అధినయం లపై సిబ్బందికి అవగాహన పెంపొందించుకునేల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.శాంతి భద్రతలను ఎల్లప్పుడూ అదుపులో ఉంచుకునేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు ప్రతివారం కౌన్సిలింగ్ నిర్వహిస్తూ వారి కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. ఫిర్యాదుదారులతో గౌరవంగా మాట్లాడి, వారి యొక్క సమస్యను అడిగి తెలుసుకోవాలి. అత్యధిక ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్కరించాలని అదేశించారు.రోడ్డు ప్రమాదాల నియంత్రణకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని అదేశించారు.
చోరీలు(దొంగతనాలు) జరగకుండా పోలీస్ గస్తీని పెంచాలని, నగర శివారు ప్రాంతాలలో కూడా గస్తీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని,రాత్రిపూట అనవసరంగా బయట తిరిగే వారిపై చర్యలు తీసుకోవాలని, అనుమానిత వ్యక్తుల వేలిముద్రలు సేకరించాలని ఆదేశించారు.విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా ప్రతి రోజూ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల అధికారులు నేర నివారణ ,శాంతిభద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేయాలని కాలనీలను, గ్రామాలను సందర్శించి ప్రజలతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవాలని, రౌడీ మూకలపై ప్రత్యేక నిఘా ఉంచే వారి కదలికలను గమనిస్తూ ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎస్పీసీసీ నాగరాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలి..!

## -మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టం చేయాలి.

## -కె.రామాంజనేయులు. రంగ నాయుడు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 21:
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టులపై దృష్టి పెట్టి రాయలసీమ జిల్లా రైతులను కాపాడాలని అలాగే మానవత్వం లేని మానవ మృగాల నుండి మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగ నాయుడులు డిమాండ్ చేశారు. నంద్యాల పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయం నందు బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్ణాటక, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలకు తుంగభద్ర నుండి వచ్చిన వరద జలాలు సాగు నీరు ఉపయోగపడుతుందన్నారు. ఇటీవల వరద తాకిడికి తుంగభద్ర గేటు కొట్టుకుపోవడంతో వందలాది టీఎంసీల నీరు వృధా కావడంతో రాయలసీమ జిల్లాల రైతులకు కష్టంగా ఉందన్నారు. అందువల్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాజెక్టులపై దృష్టి పెట్టాలన్నారు. కే సి కెనాల్ మినహా తాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు లేకుండా వరద జలాలు వృధా కాకుండా సిద్దేశ్వరం వేదావతి గాలేరు నగరి ప్రాజెక్టులు త్వరగా నిర్మించి నీరు వృధా కాకుండా చెరువులకు నీటి కుంటలకు నీరు నింపి రాయలసీమ రైతుల కష్టానుండి విముక్తి చేయాలని, హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా నిర్మించాలని అలాగే శ్రీ బాగ్ ఒప్పందం అమలు చేయాలని వారు కోరారు.



ఇటీవల కాలంలో మహిళలపై లైంగిక వేధింపులు దాడులు హత్యలు అధికమవడం చాలా బాధాకరమన్నారు. మహిళల రక్షణ కోసం ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలనివారు డిమాండ్ చేశారు.కాగా కలకత్తా ఆర్జికర్ వైద్యశాలలో మహిళా డాక్టర్ను మానభంగం చేసి హత్య చేయడం, ఒక దేవాలయం నందు నిద్రిస్తున్న దళిత అమ్మాయిపై వేధించేయడం అలాగే కర్నూలు జిల్లాలో మంత్రాలయం మోడల్ కళాశాల నందు అమ్మాయి ఆత్మహత్య చేసుకోవడం ఎన్నో సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది దన్నారు. ముఖ్యంగా నంద్యాల జిల్లా ఎంపీగా కొనసాగుతున్న బైరెడ్డి శబరి స్వగ్రామమైన ముచ్చుమర్రి గ్రామంలో వాసంతి అనే అమ్మాయిని మానభంగం చేసి హత్య చేసి శవం కూడా కనపడకుండా చేసిన పోలీసులు గుర్తించకపోవడం విడ్డూరంగా ఉందని వారు ఆరోపించారు. కూటమి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న చంద్రబాబు నాయుడు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ఖరీఫ్ కంటే ముందే డబ్బులు అకౌంట్లో వేస్తామని ఎన్నికల్లో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ఇంతవరకు ఒక పైసా కూడా రైతులకు అందలేదన్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని, 18 సంవత్సరాల నుండిన ప్రతి మహిళకి పదిహేను వందల రూపాయలు చెల్లిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న, ఏఐటీయుసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాలలో వచ్చే ఇన్వెస్ట్ స్కిమ్స్ లను నమ్మి మోసపోవద్దు.

### -జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 21:
నేటి ప్రపంచం టెక్నాలజీ రంగములో దూసుకుపోతున్న సంధర్భంలో దీన్ని అదునుగా తీసుకొని సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.కావున ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని మరియు సరియైన అవగాహన కలిగి ఉండాలని నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మీరు ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ ట్విట్టర్, మొదలగు సామాజిక మాధ్యమాలలో వచ్చే వెబ్ సైట్ ల నందు డబ్బును ఇన్వెస్ట్ చేస్తున్నారా ! అయితే మీరు సైబర్ నేరగాళ్ల వలలో పడే అవకాశం ఉంది జాగ్రత్త వహించండి , ఎందుకంటే సైబర్ నేరగాళ్లు ఇటీవలే కాలం లో తమ పేరిట ఒక వెబ్ సైట్ ని రిజిస్టర్ చేయించుకొని ఆ వెబ్ సైట్ కు సంబంధించిన లింకు ను సామాజిక మాధ్యమాల యందు ఉంచి మోసాలకు పాల్పడుతున్నారు, ఇటువంటి నేరాలలో మొదటగా సైబర్ నేరగాళ్లు తమకు సంబంధించిన ఒక వెబ్ సైట్ లింకు ను సామాజిక మాధ్యమాలలో ఉంచుతూ ఈ వెబ్ సైట్ నందు డబ్బును ఇన్వెస్ట్ చేసిన చో మీకు తక్కువ వ్యవధి లో నే ఎక్కువ లాభాలు వస్తాయి అన్నట్టుగా కొన్ని ఇన్వెస్ట్ స్కిమ్స్ సంబంధించిన వీడియో లను ఉంచుతూ ,మీకు ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే ఈ నెంబర్ ను సంప్రదించగలరు అంటూ ఒక నెంబర్ ను ఉంచుతారు ఎవరైనా ఈ వెబ్ సైట్ ని మరియు లింకు ను చూసి ఆ నెంబర్ ను సంప్రదించినట్లయితే వారు వివిధ స్కీమ్ వివరాలు తెలుపుతారు , వాటిని నమ్మి మీరు ఆ వెబ్ సైట్ నందు మొదటగా కొంత డబ్బును ఇన్వెస్ట్ చేసిన యడల మీకు వాటికి సంబంధించిన రిటర్న్ మీకు ఇస్తారు , దీనిని నమ్మి మీరు అధిక మొత్తాలలో ఇన్వెస్ట్ చేయడం మొదలు పెడతారు, ఇలా మీరు ఇన్వెస్ట్ చేసిన డబ్బు కు ఎన్ని రోజులకు మీకు రిటర్న్ రాక పోయే సరికి మీరు ఆ వెబ్ సైట్ కు సంబంధించిన నంబర్ ను సంప్రదించటానికి ప్రయత్నించగా ఆ నంబర్ మనుగడ లో లేదు అని కానీ స్విచ్ ఆఫ్ అని కానీ వస్తుంది ,ఆ వెబ్ సైట్ కు సంబంధించిన లింకు కోసం మీరు సామాజిక మాధ్యమాలలో ఎక్కడ వెతికినా కనపడదు , దీని తర్వాత మీరు మోస పోయాం అన్న విషయం మీకు అర్థం అవుతుంది.




1. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఇటువంటి ఇన్వెస్ట్ స్కిమ్స్ సంబంధించిన వీడియో లను నమ్మకండి.
2. మీకు తెలియని పరిచయం లేని వ్యక్తుల ద్వారా వచ్చే డబ్బు పెట్టుబడి కి సంబంధించిన స్కిమ్స్ నందు డబ్బు పెట్టకండి .
3. మీకు తెలియని లింకు లను క్లిక్ చేయకండి .
4. మీలో ఎవరైనా ఈ విధంగా మోసపోయినట్లయితే మీకు దగ్గర లోని పోలీస్ స్టేషన్ నందు కానీ సైబర్ మిత్ర వారికి కానీ ఫిర్యాదు చేయండి.

జిల్లాలో ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే వెంటనే 1930 నంబర్ కు గాని లేదా www. cybercrime.gov.in వెబ్సైట్ లో గాని నంద్యాల జిల్లా సైబర్ క్రైమ్ ఆఫీస్ 9154987034 నంబర్ కు గాని 24 గంటల లోపల ఫిర్యాదు చేసి సహాయం పొందవచ్చును.

# జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నిభందనలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహణ.

### -జిల్లా వ్యాప్తంగా 114 వాహనాలను సీజ్.

### -జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 21 :
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని అన్నీ పోలీస్ స్టేషన్ ల పరిదిలో జిల్లా పోలీసు అదికారులు వారి సిబ్బంది సహాయంతో రోడ్డు ప్రమాదాల నివారణ,ట్రాఫిక్ నిభందనలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పోలీసు అదికారులు వారి సిబ్బంది కొన్ని ప్రత్యక బృందాలుగా ఏర్పడి జిల్లాలో ముఖ్యమైన కూడళ్ళు ,బ్లాక్ స్పార్ట్ ల వద్ద సివిల్, ట్రాఫిక్ పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేస్తూ, మోటార్ వాహనాలు చట్టం ప్రకారం నియమ నిబంధనలను పాటించని వారిపై కేసులు నమోదు చేస్తున్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణ చేస్తున్నారు. ఈ స్పెషల్



డ్రైవ్ లో భాగంగా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయుటకు అనుగుణంగా కొంత మంది యువత తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా తిరిగే వాహనాలు,మైనర్ డ్రైవింగ్ , ట్రిపుల్ రైడింగ్, వాహనానికి సరైన నెంబర్ ప్లేట్లు లేనివారిని, వాహన సంబంధిత రికార్డులు లేనివారిని, హెల్మెట్ లేకుండా మోటార్ సైకిల్ నడిపే వ్యక్తులను, సెల్ ఫోన్ డ్రైవింగ్ వాహనాలు మొదలగు వాటిపై చర్యలు తీసుకుంటూ వాటిని సీజ్ చెయ్యడంతో పాటు జరిమాన విదించడం జరిగింది. మైనర్ లు డ్రైవింగ్ చేస్తూ వాహనాలు నడుపుచుండగా వారిని గుర్తించి 47 వాహనాలను సీజ్ చెయ్యడం జరిగింది.అనంతరం మైనర్ డ్రైవింగ్ నేరమని తెలియజేస్తూ వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేయుటకు అనుగుణంగా కొంత మంది యువత తమ వాహనాలకు నంబర్ ప్లేట్స్ లేకుండా తిరిగే 22 వాహనాలను గుర్తించి సీజ్ చెయ్యడం రిగింది.దొంగతనాలకు ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడకుండా తీసుకునే చర్యలలో భాగంగా వాహనాలకు సరైన దృవపత్రాలు లేని 45 మందిని గుర్తించి వారి వాహనాలను సీజ్ చెయ్యడం జరిగింది.మొత్తం జిల్లా వ్యాప్తంగా 114 వాహనాలను సీజ్ చెయ్యడం జరిగింది.కావున వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిభందానాలు,మోటార్ వాహనాల చట్టం నియమ నిబంధనలు ప్రకారం నడుచుకోవాలని పోలీసు అదికారులు తెలియజేశారు.

# విద్యార్థి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి గొట్టిపాటి.!

### -వరుస ఘటనలపై సీఎండీలతో అత్యవసర సమీక్షా సమావేశం.

### -ప్రమాదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలి.

### -సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలి.

### -రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ లు చేపట్టాలని సూచన.



ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21:
కడపలో విద్యుత్ షాక్ తో విద్యార్థి మృతి చెందడంపై విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వరుస విద్యుత్ ప్రమాదాలపై సీఎండీలతో మంత్రి సచివాలయంలో అత్యవసర సమీక్ష సమావేశం నిర్వహించారు. కడప ఘటనపై పూర్తి సమాచారాన్ని వివరించాలని మంత్రి కోరగా... స్పందించిన అధికారులు ఈ ఘటనకు స్థానిక కేబులు ఆపరేటర్ కారణం అని పేర్కొన్నారు. విద్యుత్ స్తంభాల ద్వారా కేబుల్ వైర్ లాగడానికి ప్రయత్నించిన తరుణంలో విద్యుత్ తీగ కిందపడినట్లు వివరించారు. కేబుల్ ఆపరేటర్ ముందస్తు సమాచారం అందించి ఉంటే ప్రమాదం తప్పేదన్నారు. అయితే తీగ తెగిపడిన సమయంలోనే దురదృష్టవశాత్తు పిల్లలు అదే దారి వెంబడి రావడంతో ఈ ఘటన జరిగినట్లు చెప్పారు. దీనిపై స్పందించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ లను నిర్వహించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని మంత్రి కోరారు. ముఖ్యంగా తీగలు వేలాడుతున్న ప్రాంతాలను తక్షణమే గుర్తించి వాటికి మరమత్తులు చేయాలని చెప్పారు. కడప ఘటన బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థి మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి గొట్టిపాటి... ఇలాంటి దురదృష్టకర ఘటన జరగడం తనను కలిచి వేసిందని అన్నారు. ప్రమాదం జరిగాక పరిహారం ఇవ్వడం కంటే.. ఘటనలు జరగకుండా చూసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ఎసెన్షియా సంస్థలో ఘోర ప్రమాదంపై

# డిప్యూటీ సీఎం దిగ్భ్రాంతి వ్యక్తం.!

### -అధికారులతో చర్చించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21:
అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం ఫార్మా సెజ్ లో జరిగిన ఘోర ప్రమాదంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులతో చర్చించారు. ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇటువంటి కర్మాగారాల్లో భద్రతను డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, లేబర్, ఫైర్, కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉండే పెట్రోలియం అండ్ ఎక్స్ ప్లోజివ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ పర్యవేక్షిస్తాయి. కాలుష్య నియంత్రణ మండలి మాత్రం నిబంధనల అతిక్రమణ జరిగిందా? అంతా సక్రమంగానే ఉన్నాయా అనే విషయాన్ని పర్యవేక్షిస్తుంది. ప్రమాదం వైఫల్యానికి ఎవరు బాధ్యులు అనే విషయమై ఉప ముఖ్యమంత్రివర్యులు ఆరా తీశారు. ఎసెన్షియా అడ్వాన్స్డ్ సైన్స్ ప్రై. లిమిటెడ్ పేరిట కొనసాగుతున్న ఈ రసాయనిక కర్మాగారానికి ఇద్దరు యజమానులు ఉన్నారు. ఈ యజమానులు ఇద్దరి మధ్యన విబేధాలు కొనసాగుతున్నట్టు అధికారులు తెలియచేశారు. రియాక్టర్ పేలి ఈ ప్రమాదం సంభవించిందని




బయటకి ప్రచారం జరుగుతున్నా సాల్వెంట్ ఆయిల్ ను ఒక అంతస్తు నుంచి మరొక అంతస్తుకు పంప్ చేసే క్రమంలో లీకై మంటలు చెలరేగాయని అనంతరం పెద్ద పేలుడుతో ప్రమాదం సంభవించిందని అధికారులు తెలిపారు.
ప్రమాద ప్రాంతాన్ని స్వయంగా వచ్చి పరిశీలించి క్షతగాత్రులను పరామర్శించడానికి రావడానికి ఉప ముఖ్యమంత్రి సంసిద్ధత వ్యక్తం చేసినా సహాయ చర్యలకు ఆటంకం కలుగుతుందన్న అధికారుల సూచనతో ఆ యోచనను తాత్కాలికంగా విరమించుకున్నారు. భారీ స్థాయిలో ప్రమాదం జరగడం 16 మంది ప్రాణాలు కోల్పోవడం, 50 మందికి పైగా తీవ్రంగా గాయపడడం తీవ్రంగా కలచివేసిందని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రితో జిల్లా కలెక్టర్, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు మాట్లాడారు.
ఒకే ప్రాంతంలో తరచూ ఇటువంటి ప్రమాద ఘటనలు జరుగుతుండటంతో సేఫ్టీ ఆడిట్ ప్రాముఖ్యతపై అధికారులకు సూచనలు చేశారు. ఫ్యాక్టరీలు, అగ్నిమాపక శాఖ, పెట్రోలియం మరియు పేలుడు పదార్థాల భద్రతా సంస్థ, కార్మిక శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించి సేఫ్టీ ఆడిట్ చేపట్టి భద్రత ప్రమాణాలు, నిబంధనలు కచ్చితంగా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. అమలులో నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరించాలన్నారు.

# బొత్స ప్రమాణస్వీకారం

### బొత్స సత్యనారాయణకు జగన్ అభినందనలు

### బొత్సతో ప్రమాణస్వీకారం చేయించిన మండలి ఛైర్మన్ మోషేన్ రాజు

ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 21:
వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికలకు తెలుగుదేశం పార్టీ దూరంగా ఉంది. ఎమ్మెల్సీగా బొత్స సత్యనారాయణ ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. శాసనమండలి



ఛైర్మన్ మోషేన్ రాజు తన చాంబర్ లో ఈరోజు బొత్సతో ప్రమాణస్వీకారం చేయించారు.మరోవైపు వైసీపీ అధినేత జగన్ క్యాంపు కార్యాలయంలో ఆయనను బొత్స మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినందుకు జగన్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బొత్సకు జగన్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణస్వీకారం చేసేముందు జగన్ ను బొత్స కలిశారు. బొత్స ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్సీ కుంభా రవిబాబు, ఎమ్మెల్యేలు మత్స్యలింగం, విశ్వేశ్వరరాజు, విశాఖ జెడ్పీ ఛైర్ పర్సన్ జల్లి సుభద్ర, మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, కురసాల కన్నబాబు, బూడి ముత్యాలనాయుడు, అవంతి శ్రీనివాస్, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ, అదీప్ రాజ్, కడుబండి శ్రీనివాసరాజు, తిప్పల నాగిరెడ్డి తదితరులతో పాటు పలువురు ఉత్తరాంధ్ర వైసీపీ నేతలు పాల్గొన్నారు.